క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

నాదెండ్ల: గణపవరం పడమట బజారులో ఆదివారం ప్రగతి నారీశక్తి సంస్థ ఆధ్వర్యంలో కాటూరి హాస్పటల్ అండ్ మెడికల్ కళాశాల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దీనిని ప్రారంభించారు. అనంతరం రోగులను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు, పొట్లూరి దేవి, పెంట్యాల శ్రీనివాసరావు, శేషయ్య, పొట్లూరి సింధూరి, హరిబాబు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు పదార్థాలు పంపిణీ



నరసరావుపేట ఈస్ట్: శ్రీకల్పవల్లి సేవా ట్రస్ట్, మహాత్మాగాంధీ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం శ్రీపాండురంగస్వామి ఆలయ ప్రాంగణంలో చలువ పదార్థాలు, పానీయాలు పంపిణీ చేశారు. పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు వెల్లంపల్లి కేశవరావు, కోడూరి రాము, చేగు వెంకటేశ్వరరావు, మండవ వెంకటరత్నం, రెడ్డి మురళీకృష్ణ పాల్గొన్నారు.

సుబ్బారావు కుటుంబానికి పరామర్శ

నరసరావుపేట: ఇటీవల శివైక్యం చెందిన సీనియర్ బీసీ సంఘ నాయకులు, యదువంశ భీష్మ బిరుదాంకితులు బోయిన సుబ్బారావు యాదవ్ కుటుంబాన్ని స్థానిక ప్రకాష్‌నగర్‌లోని ఇంటిలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరావు ఆదివారం పరామర్శించారు.

దేవాలయ వార్షికోత్సవం



రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడులో వేంచేసి ఉన్న శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 10వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి కళ్యాణ ఉత్సవం చేశారు. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. కార్యక్రమాలను ఆలయ అర్చకులు విశ్వనాథ శాస్త్రి నిర్వహించగా, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు.

నేడు శ్రీలక్ష్మి తిరుపతమ్మ తిరునాళ్ల

శావల్యాపురం: మండలంలోని పోట్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో గంటావారిపాలెం అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్ద వేంచేసియున్న శ్రీలక్ష్మి సమేత తిరుపతమ్మ గోపయ్య స్వామి తిరునాళ్ల వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్త గోనుగుంట్ల వెంకటరావు తెలిపారు. పోట్లూరు, శావల్యాపురం, కృష్ణాపురం తదితర గ్రామాల నుంచి కుంకుమ బండ్లు మేళతాళాల నడుమ వైభవంగా ఊరేగింపుగా రానున్నాయి.

ఘనంగా అమరజీవి జయంతి



వినుకొండ: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వెల్లటూరులో నివాళులర్పిస్తున్న వాసవి క్లబ్, ఆర్యవైశ్య ప్రముఖులు

వినుకొండ: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వినుకొండ మాజీ శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ కార్యాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రాణత్యాగం చేసిన అమరజీవి మహాపురుషుడని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఎంఎన్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అంజిరెడ్డి, వినుకొండ మండలం జెడ్పీటీసీ రాజేశ్వరరావు, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్లటూరు గ్రామంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకగా నిర్వహించారు. ఆర్యవైశ్య ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గజవలి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి వెంకటసుబ్రహ్మణ్యం, కోశాధికారి కోటా శ్రీనివాసరావు, ఖజ్జాయం లక్ష్మీనారాయణ, రామారావు పాల్గొన్నారు.

ఘనంగా తిరునాళ్ల ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో మహంకాళి అమ్మవారు



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎంపీ లావు

నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెం మహంకాళి అమ్మవారి ఆలయ 50వ తిరునాళ్ల మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ఉదయం విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ఈవో ఎస్.మాధవిదేవి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సోమవారం అమ్మవారికి సమర్పణ, ఇస్సప్పాలెంలో గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 18వ తేదీ మంగళవారం ఉత్సవపూర్ణాహుతి, అన్నదానం, తిరునాళ్ల జాగరణ జరుగనున్నాయి.

పార్టీలకతీతంగా ముస్లిం సంక్షేమ కమిటీ



షాదీఖానాలో సమావేశానికి హాజరైన ముస్లిం నాయకులు

నరసరావుపేట: రాబోయే రోజుల్లో పార్టీలకు అతీతంగా నూతన ముస్లిం సంక్షేమ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని పలువురు ముస్లిం నాయకులు నిర్ణయించారు. ఆదివారం స్థానిక షాదీఖానాలో అన్ని పార్టీలలోని ముస్లిం పెద్దలు సమావేశమయ్యారు. సమావేశంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, మాజీ కౌన్సిలర్లు షేక్ మస్తాన్‌వలి, షేక్ గఫార్, నాయకులు బొందాల బాషా, షేక్ గౌస్‌పీరా, షేక్ అయూబ్, షేక్ ఖాదర్‌బాషా, షేక్ అష్రఫ్, హాజీ కరీముల్లా, ఎస్‌జేఎస్ బాజీ, రహమతుల్లా, నర్సింగ్ వలి, అజీజ్, మన్నాన్ షరీఫ్ పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ మాటలు బాధ్యతారాహిత్యం

నరసరావుపేట: జనసేన ఆవిర్భావ దిన సభలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ మాటలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి పేర్కొన్నారు. మొదటి నుంచి విప్లవకారుల అడుగుజాడల్లో నడుస్తానని చెప్పి బీజేపీతో పొత్తు పెట్టుకోగానే ఆ ఆశయాలు ఆవిరి అయ్యాయని పేర్కొన్నారు. ఆదివారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు తెలిపారు. ఒక పార్టీ అధ్యక్షుడై ఉండి ప్రజా సంక్షేమానికి సంబంధంలేని మాటలు మాట్లాడారన్నారు. అసలు ఏం మాట్లాడుతున్నారో పవన్‌కే తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ముస్లిం మైనార్టీలు జనసేనకు వెన్నెముక అని చెప్పి ఇప్పుడు వెన్నుపోటు పొడిచేలా మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. వెంటనే ముస్లిం, దళిత సమాజానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నూజెండ్ల: మండల కేంద్రమైన నూజెండ్ల ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మజ ఆదివారం తెలిపారు. ఈ నెలాఖరు వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ 20వ తేదీన పరీక్ష ఉంటుందని తెలిపారు.

206 మందికి ఉద్యోగాలు



నరసరావుపేట ఈస్ట్: రావిపాడురోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 206 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు కళాశాల కార్యదర్శి రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కపల వాయి రాజేంద్రప్రసాదు తెలిపారు. హెచ్ఆర్ అండ్ కో సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో పలు సంస్థలు ఉద్యోగాలకు వారిని ఎంపిక చేసుకున్నాయని వివరించారు. ఎంపికైన వారికి రూ.3.60 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, సూదా సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణమాచార్యులు విగ్రహం ఏర్పాటు చేయాలి



నరసరావుపేట ఈస్ట్: శ్రీరామకృష్ణ ఓరియంటల్ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాఠశాల వ్యవస్థాపకులు వేదాంతం రామకృష్ణమాచార్యులు విగ్రహాన్ని ఆవిష్కరించాలని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం తీర్మానించింది. పాఠశాలలో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డైమండ్ జూబ్లీ వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. త్వరలోనే వేడుకల తేదీని ప్రకటిస్తామన్నారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు జూలకంటి సీతారామాంజనేయులు, రిటైర్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగరాజారావు, డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు, వి.వి. అంజనీకుమార్, కోసూరి సుబ్బమ్మ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

సాత్వికాహారంతో ఆరోగ్యం మెరుగు



నరసరావుపేట ఈస్ట్: సాత్వికాహారంతో ఆరోగ్యం మెరుగవుతుందని శ్రీవేంకటేశ్వర యోగా సేవా కేంద్రం (మంగళగిరి) వ్యవస్థాపకులు డాక్టర్ వేంకటేశ్వర యోగి తెలిపారు. నరసరావుపేట (రూరల్) శాఖ ఆధ్వర్యంలో రావిపాడురోడ్డులోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన 4వ ఉచిత యోగా శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆనంద మహోత్సవంలో పాల్గొన్న అభ్యాసకులను ఉద్దేశించి టెలీకాన్ఫరెన్స్‌లో వేంకటేశ్వర యోగి గురూజీ మాట్లాడారు. యోగా గురువులు కూనిశెట్టి వెంకట జనార్దన్, కాపుగంటి శివప్రసాద్, కనమర్లపూడి శారద తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



డాక్టర్ గోపిరెడ్డితో డాక్టర్ కామిరెడ్డి, నాయకులు

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి వంటి వ్యక్తుల సేవలు వైఎస్సార్ సీపీకి చాలా అవసరమని, జిల్లా వ్యాప్తంగా పార్టీని పటిష్టం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పార్టీ డాక్టర్ల విభాగ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ కామిరెడ్డి ఆదివారం గ్రామ నాయకులతో గోపిరెడ్డిని స్థానిక పార్టీ కార్యాలయంలో కలిశారు. తన నియామకానికి కృషి చేసినందుకు శాలువా కప్పి సన్మానించారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని డాక్టర్ కామిరెడ్డి తెలిపారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ.. గత 20 ఏళ్ల నుంచి డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ రాజకీయాల్లో కామిరెడ్డి చురుగ్గా పాల్గొంటున్నారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌పై అభిమానంతో పార్టీ బలోపేత కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పాలూరి శ్రీనివాసరెడ్డి, డాక్టర్లు ఓరుగంటి శేషిరెడ్డి, పల్లకి వేణుగోపాలరెడ్డి, గ్రామ నాయకులు కామిరెడ్డి నర్సిరెడ్డి, కామిరెడ్డి నాగిరెడ్డి, పల్లకి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన



పరీక్ష చేసి మందులు సూచిస్తున్న వైద్యుడు

శావల్యాపురం: శ్రీరామా పబ్లిక్ స్కూల్ 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సుచరిత ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తలూరు క్యాంపస్‌లో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కె.వి.ఆర్. మోహన్‌చందు ఆదివారం ఈ విషయం తెలిపారు. గుండె, క్యాన్సర్ వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. 92 మందికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యులు కోసరాజు కమలాకర్, కందుల రాము, టి.మహతి, ఫణి, సుమన్, యశ్వంత్, చంద్రశేఖర్ వైద్యసేవలు అందించారు. శిబిరంలో ప్రిన్సిపల్ రత్నకుమారి, అజిత్‌చందు, మేఘన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సరికొత్తగా రోజా సమాచారం



రోజా సమయ సూచిక ప్రింటెడ్ కార్డు

యడ్లపాడు: రంజాన్ నెలను ముస్లింలు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ మాసంలో ఉపవాస దీక్షలు ఎంతో క్రమశిక్షణతో పాటించాల్సి ఉంటుంది. సహార్ (ఉపవాస ప్రారంభం), ఇఫ్తార్ (ఉపవాస విరమణ) సమయాలను కచ్చితంగా పాటించాలి. ఈ నేపథ్యంలో ఉపవాస సమయాలు తెలుసుకోవడానికి ముద్రిత కార్డుల రూపంలో సమయ పట్టికలు అందుబాటులోకి వచ్చాయి. పురాతన కాలంలో గ్రామాల్లో తూటాలు పేల్చడం ద్వారా ఉపవాస సమయాన్ని తెలియజేసేవారు. ఆ తర్వాత బాణసంచా పేల్చడం ద్వారా, తరువాత మసీదుల్లో మౌజన్‌లు ఉపవాసం ప్రారంభానికి గంట ముందే మైకులో తెలిపేవారు. ఇప్పుడు ముద్రిత సమయ పట్టికలను అందుబాటులోకి తెచ్చారు.

28న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా



ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న సీపీఎం నాయకులు

చిలకలూరిపేట టౌన్: చిలకలూరిపేటలో పిల్లి అంకమ్మ చౌక్ వద్ద నుంచి సీపీఎం ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను పల్నాడు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు వై.రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. కరెంట్ బిల్లులు, గ్యాస్ సబ్సిడీ, విద్యార్థులకు పీజీ రీఎంబర్స్‌మెంటు, పింఛన్లు తదితర సమస్యలను తమ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 28వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు టి. ప్రతాపరెడ్డి, సాతులూరి బాబు, సుబ్బారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస పుస్తకాలు పంపిణీ



చిలకలూరిపేట టౌన్: సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో చదివే విద్యార్థులకు గార్డ్స్(జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో ఆదివారం వ్యక్తిత్వ వికాస పుస్తకాలను పంపిణీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల కోసం మోటివేషనల్ స్పీకర్ పీవీ సుబ్బారావు మాట్లాడారు. పరీక్ష రాసే విధానం, హాల్లో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. హాస్టల్ వార్డెన్ అంకమ్మరావు, గార్డ్స్ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు నలమాల దానయ్య, వడ్లన చంద్రం, జె.బుల్లిబాబు, డాక్టర్ దార్ల బుజ్జిబాబు, బత్తుల విక్రమ్, షేక్ బాజీ, గుంజి వీరాంజనేయులు, తన్నీరు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాటం

నరసరావుపేట: బీసీలకు రాజ్యాధికారంతోపాటు సంక్షేమం, ఆత్మగౌరవం కోసం పోరాడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లాకా వెంగళరావుయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా దాదినబోయిన ఏడుకొండలుయాదవ్, పల్నాడు జిల్లా కన్వీనర్‌గా షేక్ జాకీర్‌హుస్సేన్, కో కన్వీనర్‌గా సంకుల తిరుపతిరావు, గురజాల నియోజకవర్గ కన్వీనర్‌గా బత్తుల బయ్యన్న, పల్నాడు జిల్లా యూత్ కన్వీనర్‌గా నాలి వెంకట్రావు యాదవ్‌లను నియమించారు.

మందుల దుకాణం ప్రారంభం

శావల్యాపురం: జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండలంలోని కారుమంచి గ్రామంలో సొసైటి ఏర్పాటు చేసిన జన ఔషధి మందుల దుకాణాన్ని, కేంద్ర సహకార సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన హిందుస్థాన్ పెట్రోలు బంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. సొసైటీ సహకార అధికారి ముళ్లపూడి వెంకటరమణ, జిల్లా ఆడిట్ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో స్వామి వారు



పూజల్లో బొల్లా బ్రహ్మనాయుడు దంపతులు

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకుడు బీవీ మారుతీరామచార్యులు ఆధ్వర్యంలో మూడో రోజు స్వామి వారి సన్నిధిలో తిరుపతి తిరుమల వేదపాఠశాల వేదపండితుల ఇనిమెట్ల అనంతచార్యులు, రుత్వీక్ శిష్య బృందం సారథ్యంలో స్వామి వారికి విశేష పూజలు, పూర్ణాహుతి, చక్రస్నానం, ద్వాదశ ప్రదక్షిణలు, ఏకాంత సేవ వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్‌ను నూతన వస్త్రాలతో, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపకాంతులతో ముస్తాబు చేశారు.

నేడు రెడ్డి పేరంటాలమ్మ ఆలయ ప్రతిష్ట



శాంతి హోమాల్లో భక్తులు



విద్యుత్ దీపాలంకరణలో ఆలయం

నాదెండ్ల: సాతులూరులో రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ రెడ్డి పేరంటాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట సోమవారం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మూడు రోజులుగా భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై మహాలింగ దేవత, ఆభరణ, శ్రీచక్రనాభవర్ణ పేరంటాలమ్మ తల్లి ఆవరణ, దేవతల వాహనాలు, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. ముత్తైదువులు అష్టలక్ష్మి పూజలు నిర్వహించారు. 11 గంటలకు విగ్రహ మూర్తులకు ఔషధ స్నపన, నవనీత క్షీరాధివాసములు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి సంప్రదాయబద్ధ మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను నెమ్మికంటి నరసయ్య ఆచార్య స్వామిజీ బృందం, వేద పండితులు హత్తులూరి బాలశంకరశాస్త్రి, తియ్యబండి కళ్యాణ కుమారాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు కొండపర్తి పూర్ణాచార్యులు నిర్వహించారు. సోమవారం ఉదయం 10.41 గంటలకు ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. అన్నదానం చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.